క్లుప్తంగా...

ఘనంగా జన్మదిన వేడుకలు



మోతే శోభన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

లాలాపేట: బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తార్నాకలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్(టీటీయూసీసి) ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో శోభన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి కార్మిక సంఘాల నేతలు వచ్చి శోభన్‌రెడ్డిని గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో సికింద్రాబాద్ లేదా ఉప్పల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ వెంట నడిచిన వ్యక్తి శోభన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంటి కుమార్, నానునాయక్, ఖాజా పాల్గొన్నారు.

- స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం పరేడ్‌గౌండ్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్‌ను జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్‌తో మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి, మోతే శోభన్‌రెడ్డి కలువగా సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తూ ..

రోగులకు పండ్ల పంపిణీ

అడ్డగుట్ట: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఏఐఆర్‌ఎఫ్ కోశాధికారి సీహెచ్ శంకర్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి రవీందర్ ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం లాలాగూడ రైల్వే హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ భాస్కర్, వరప్రసాద్, సరోజిని, కృష్ణ, శ్రీనివాస్

అవార్డు గ్రహీతకు సన్మానం

లాలాపేట: తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అసోసియేషన్ కార్యాలయం వద్ద 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దక్షిణ భారత గిరిజన భాషలైన కువి, మందా, కుయ్ భాషా శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొ. బి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి సేవలను కొనియాడుతూ తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, సెక్రటరీ పి. రామ్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాకారిణులతో కరచాలనం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా మార్కెట్ డివిజన్ ఆదయ్యనగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను మంగళవారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడాపరంగా ప్రోత్సహించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయానంద్, దినేష్, ఆనంద్, రామానంద్, బీంరావు, త్రిభువన్ తదితరులు పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం



రఫియున్నీషా

చిలకలగూడ: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ ఆంజనేయులు వివరాల ప్రకారం.. పద్మారావునగర్ బాలరామ్ కాంపౌండ్ ప్రాంతానికి చెందిన ఎంఏ రసూల్‌ఖాన్, రఫియున్నీషా (29) భార్యాభర్తలు. వీరికి నలుగురు సంతానం. ఈనెల 13న దంపతుల మధ్య గొడవ జరగగా అదే రోజు రాత్రి 10.30 గంటలకు బయటకు వెళ్లిన రఫియున్నీషా ఎంతకీ ఇంటికి రాకపోవడంతో రసూల్‌ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఝండా ఊంఛా రహే హమారా

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలు, ఇతర సంస్థల కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా చోట్ల జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరై త్రివర్ణ పతాకానికి వందన సమర్పణ చేశారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



అడ్డగుట్టలో 2100 ఫీట్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ



జెండావిష్కరిస్తున్న మంత్రి తలసాని



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్



జెండాకు వందనం చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



విన్యాసాలు చేస్తున్న బాలికలు



జెండావిష్కరణ అనంతరం బోయిన్‌పల్లి చౌరస్తాలో నేతలతో మంత్రి మల్లారెడ్డి



తార్నాక చౌరస్తాలో వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ బండా కార్తీక చంద్రారెడ్డి



జెండావిష్కరణ చేస్తున్న తలసాని సాయి కిరణ్‌యాదవ్



సనత్‌నగర్ 60 ఫీట్ల రోడ్డులో .. మర్రి శశిధర్‌రెడ్డి



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మర్రి ఆదిత్యరెడ్డి



జెండాకు వందనం చేస్తున్న క్రిశాంక్



పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న గజ్జెల నాగేష్



మారేడుపల్లిలో జెండావిష్కరణలో శ్రీగణేశ్



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కోట నీలిమా



వేడుకలకు హాజరైన అనిల్‌కుమార్‌యాదవ్



శ్రీ దుర్గా స్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



చిలకలగూడ పార్కులో వాకర్స్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నాగులూరి సాయిబాబా



అమరావతి విద్యాసంస్థలు, ప్రావీణ్యం లీడ్‌లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ర్యాలీ



చిలకలగూడ ఎస్‌సీబీనగర్‌లో..



రెజిమెంటల్‌బజార్‌లో..అదనపు డీసీపీ రంగారావు



రాంగోపాల్‌పేట్‌లో.. కార్పొరేటర్ చీర సుచిత్ర



జెక్‌కాలనీ గాంధీ విగ్రహం వద్ద..



ఇఫ్లూ క్యాంపస్‌లో..



బేగంపేటలో..



వేడుకలో పాల్గొన్న ప్రొ. శ్రీరాం వెంకటేశ్



జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి



విన్యాసాలు చేస్తున్న హిందూ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



పద్మారావునగర్ పార్కు వద్ద..



దేవీనగర్‌లో..



బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్స్‌లో..



న్యూ లైఫ్ ప్రేయర్ పవర్ చర్చి వద్ద..



రెండవ వార్డులో.. సదా కేశవరెడ్డి



జెండాకు వందనం చేస్తున్న వీసీ ప్రొ.రవీందర్



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీఆర్‌ఎస్ యువజన నాయకుడు తీగుళ్ల కిరణ్‌గౌడ్



జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించిన అమరావతి విద్యా సంస్థల విద్యార్థులు



బోయిగూడ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

తక్షశిల పాఠశాలలో..

జెండావిష్కరణలో పాల్గొన్న .. రజనీ రెడ్డి

వేడుకల్లో .. కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

బొల్లారంలో .. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జై ప్రకాష్

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మందకృష్ణ మాదిగ

వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ

వారాసీగూడలో.. బీజేపీ నాయకులు

బౌద్ధనగర్‌లో.. వల్లారపు శ్రీనివాస్

మెట్టుగూడలో..

ఇద్దరు మద్యం విక్రేతలపై కేసు

అడ్డగుట్ట: నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరిపై కేసు నమోదైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ దయాకర్ వివరాల ప్రకారం.. ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌కు చెందిన కొండయ్య (52), మరాఠా బస్తీకి చెందిన వాణిశ్రీ (46) నిబంధనలు విరుద్ధంగా మంగళవారం మద్యం విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కొండయ్య, వాణిశ్రీలపై కేసు నమోదు చేసుకొని వారి నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.

ఉపాధి కల్పించాలని వినతి

హోంమంత్రికి వినతిపత్రం ఇస్తున్న మహిళా సంఘం సభ్యులు

అడ్డగుట్ట: పనులు దొరక్క ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని హోంమంత్రి మహమూద్ అలీకి మహిళా సంఘం ప్రతినిధులు విన్నవించారు. అడ్డగుట్టకు చెందిన రుద్రవీణ మహిళా సంఘం అధ్యక్షురాలు నక్కల శోభ ఆధ్వర్యంలో పలువురు మహిళలు హోంమంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. తమ సంఘంలో సుమారు 300 మంది మహిళలు ఉన్నారని, పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి కల్పించే ప్రాజెక్టులు ఉంటే తమ సంఘానికి కేటాయిస్తే మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చినట్లు ఉంటుందన్నారు. వినతి ఇచ్చిన వారిలో రజిత, స్రవంతి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

లాలాపేట: తార్నాకలోని వంజరి సంఘం భవనంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థుల పైచదువులకు ప్రోత్సహించేందుకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 150 మంది విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, నాయకులు సాల్వేరు ముత్తయ్య, ప్రవీణ్ కరిపె, రాజు పాల్గొన్నారు

చెక్కులు అందజేస్తున్న సంఘం నాయకులు

అమ్మవారిని దర్శించుకున్న లక్ష్మణ్

సనత్‌నగర్: బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ అమ్మవార్లను మంగళవారం రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట శ్రీశైలంగౌడ్, అనిల్‌గౌడ్, చందుముదిరాజ్, పొలిమేర సంతోష్‌కుమార్ ఉన్నారు.

ఉత్సాహంగా 'వాక్‌థాన్'

సనత్‌నగర్: రెనోవా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం 'వాక్‌థాన్' ఉత్సాహంగా జరిగింది. వైద్యులు, నర్సులు, సిబ్బందితో పాటు స్థానిక యువత వాక్‌థాన్‌లో పాల్గొని స్వాతంత్య్ర దినోత్సవ స్ఫూర్తిని నింపారు. సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, డాక్టర్లు నీలిమా, కోటేశ్వరరావు, సాయిమహదేవ్ జెండాఊపి వాక్‌ను ప్రారంభించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ బానోతు చరణ్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉ.10 నుంచి మ.1 గంట వరకు పాటిగడ్డ క్వార్టర్స్, నూర్‌బాగ్. మ.2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హుడా లేన్, చిరాన్‌పోర్ట్ క్లబ్, పాస్‌పోర్ట్ ఆఫీస్, ప్రకాష్‌నగర్, రాహుల్ బజాజ్ వెనుక ప్రాంతం, చీకోటి గార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.